# నిస్సీ జయధ్వజము

విడి పత్రిక రూ 8/-

జూలై - 2016 | క్రైస్తవ ఆధ్యాత్మిక మాస పత్రిక | సంవత్సరపు చందా రూ. 100/-


# ఒలీవచెట్టు

**"నేనైతే దేవుని మందిరములో పచ్చని ఒలీవచెట్టువలెనున్నాను. కీర్తన 52:8"**

కీర్తనాకారుడైన దావీదు మహారాజు పాడుతున్నట్లుగా మనం కీర్తన భాగములో చూస్తున్నాము. దావీదు మహారాజు తననుతాను ఒలీవచెట్టువలె పోల్చుకుంటున్నాడు. ఈ వాక్యం మనకందరికి తెలిసిన విషయమే. ఈ ప్రపంచంలో ఎన్నో చెట్లు ఉన్నాయి. కాని దావీదు మహారాజు మాత్రం ఏచెట్టుతో పోల్చుకోకుండా ఈ ఒలీవచెట్టుతోనే తనను తాను పోల్చుకుంటున్నాడు. మామిడిచెట్లు ఉన్నాయి, జామచెట్లు ఉన్నాయి, ఆపిల్‌చెట్లు ఉన్నాయి, అంజూరపుచెట్లు ఇలా రకరకాలైన చెట్లు ఉన్నాయి. ప్రత్యేకంగా తన్నుతాను ఒలీవచెట్టుతో ఎందుకు పోల్చుకున్నాడు? దీనికి కారణం ఉంది. ఈ ఒలీవచెట్టు అనేది ఇశ్రాయేలుదేశంలో చాలా ప్రత్యేకమైన చెట్టు. ఈ చెట్టును దావీదు పోల్చుకోవడంకాదు ఈ చెట్టును దేవాతిదేవుడే కోరుకుంటున్నాడు. దేవుని మందిరములో ఏ వస్తువునైనా ప్రతిష్టించాలంటే ఆ వస్తువుమీద నూనెరాసి, దానిని ప్రతిష్టించాలి. ఆ నూనె ఒలీవ నూనె అయిఉండాలి. అలాగే దేవునిమందిరములో ఆరుశాఖలుకలిగి శాఖలమీద దీపాలుకలిగిన దీపవృక్షం ఉన్నది. ఈ దీపాలలో కిరోసిన్ పోయరు, ఏదిపడితే ఆ నూనె పోయరు. ఈ దీపాలను వెలిగించడానికి ఒలీవనూనెను వాడుతారు. ఇశ్రాయేలు దేశంలో ఈ ఒలీవచెట్లు విస్తారముగా పెరుగుతాయి. ఇంకా చెప్పాలంటే ఈ ఒలీవనూనెను వంటనూనెగా, తలకు రాసుకోడానికి మరియు ఒంటికి రాసుకోడానికి, దీపాలను వెలిగించడానికి, వస్తువులను ప్రతిష్టించాడనికి, వైద్యానికి ఈ నూనెను వాడుతారు. ఈ ఒలీవనూనెతో ఇశ్రాయేలీయులు తన కార్యక్రమాలు జరిగిస్తారు.

దేవుడు కూడా తన మందిరములో దీపాలు వెలగాలన్నా, ఏదైనా వస్తువును ప్రతిష్ఠించాలన్నా ఒలీవ నూనెను దేవుడు కోరుకుంటున్నాడు. దావీదుకూడా ఈ చెట్టుతో పోల్చుకుంటున్నాడు. “నేనైతే దేవుని మందిరములో పచ్చని ఒలీవచెట్టువలె ఉన్నాను” అని అంటున్నాడు. చెట్టుకు కాయలు, ఆకులు ఉంటాయి. చెట్టుదగ్గరికి వెళ్లేవరకు చెట్టుకు కాయలు ఉన్నాయని తెలియదు. గుత్తులు గుత్తులుగా కాయలు ఆకులు కలిసిపోయి ఒకేరంగులో పచ్చగా ఉంటాయి. ఆ చెట్టుకు నీళ్లు అందించేవారుండరు. నీళ్లుపెట్టకపోయినా విస్తారమైన కాత కాస్తుంది. దావీదు నేను కూడా ఒలీవచెట్టువలె పచ్చగా ఉన్నానని మాట్లాడుతున్నాడు. ఈ ఒలీవచెట్టుగురించి కొన్ని విషయాలను తెలుసుకుందాము.

ఈ ఒలీవచెట్లు 2రకాలుగా ఉంటాయి. మొదటిది అడవి ఒలీవచెట్లు రెండవదిగా స్వభావికమైన ఒలీవచెట్లు. అడవిలో పెరిగే ఒలీవచెట్లు మరియు పట్టణములో గ్రామములో పెరిగే స్వభావికమైన ఒలీవచెట్లువేరు. దేవుడు పర్ణశాలల పండుగలను 7దినాలు ఆచరించాలని తెలియజేసాడు. ఈ పండుగలలో ఇశ్రాయేలు ప్రజలందరుకూడా ఈ అడవి ఒలీవచెట్టు, పట్టణాలలో గ్రామాలలో పెరిగే ఒలీవచెట్ల కొమ్మలను విరచుకొని పర్ణశాలల పండుగలకు రావాలి. ఈ పండుగలకు వచ్చినవారు ఒలీవచెట్ల కొమ్మలను గాలిలో ఊపుతూ దేవున్ని ఆరాధనచేయాలి. పర్ణశాల పండుగ వచ్చిందంటే ఈ కార్యాన్ని చేయాలి.

**“మీరు పర్వతమునకుపోయి ఒలీవచెట్ల కొమ్మలను అడవి ఒలీవచెట్ల కొమ్మలను గొంజిచెట్ల కొమ్మలను ఈతచెట్ల కొమ్మలను గుబురుగల వేరువేరు చెట్లకొమ్మలను తెచ్చి, వ్రాయబడినట్లుగా పర్ణశాలలు కట్టవలెను”. నెహెమ్యా 8:15**

ఈ పట్టణంలో పెరిగే ఒలీవచెట్ల కొమ్మలను, అడవిలో పెరిగే ఒలీవచెట్ల కొమ్మలను విరచి వాటితో చేసిన ఆరాధనలను దేవుడు ఇష్టపడేవాడు. ఆదేమాదిరిగా యేసుప్రభువు యెరూషలేము వీధులలో ఊరేగిస్తున్నప్పుడు చాలామంది ఒలీవకొమ్మలను, ఖర్జూరపు మట్టలను, ఈతమట్టలను చేతపట్టుకొని హోసన్నాజయం, ప్రభువు పేరటవచ్చువానికి మహిమకలుగునుగాక అని చిన్నలు, పెద్దలు అందరుకూడా యేసుప్రభువుకి స్తోత్రాలు చెప్పినట్లుగా లేఖనాల్లో మనం చూస్తున్నాం.

ఇక్కడ రెండు రకాలైన ఒలీవచెట్లను చూస్తున్నాం. 1.అడవిలో పెరిగే ఒలీవచెట్లు 2. పట్టణంలో పెరిగే ఒలీవచెట్లను గమనిస్తున్నాం. దావీదు నేను పచ్చని ఒలీవచెట్టువలె ఉన్నానని అంటున్నాడు. దావీదు ఒకయూదుడు. యూదుడైన దావీదు ఒలీవచెట్టుతో పోల్చుకుంటే ఈ రోజు మనందరము ఎవరము? యూదులమా? మనందరం భారతీయులం. మనం యూదులం కాదు. యూదులదగ్గరకు మనం వెళ్లి మేము యూదులము అంటేవారు

అంగీకరిస్తారా? యూదులే మనదగ్గరకు వచ్చి మేము భారతీయులం అంటే మనం అంగీకరిస్తామా? అంగీకరించము. యూధుడు యూధుడే., భారతీయుడు భారతీయుడే. ఎవరి రంగులు వారివే, ఎవరిగుణాలు వారివే, ఎవరి పద్ధతులు వారివే, ఎవరి దేవుడు వారికే.

దావీదు యూధావంశంలో పుట్టినవాడు, అదేవంశంలో యేసుప్రభువు జన్మించాడు. యేసుప్రభువు యూదుడే. అయితే మనము ఎవరము? ఏ చెట్టుతో మనం పోల్చుకోవాలి? మామిడిచెట్టా? సొరచెట్టా? నిమ్మచెట్టా? వేపచెట్టా? ఏచెట్టుతో మనం పోల్చుకోవాలి? ఏదైనా ఒక చెట్టుగా ఉండాలిగదా! ఈరోజుమనందరం యేసుప్రభువును రక్షకునిగా అంగీకరించి ఆయన రక్తములో కడుగబడిన మనందరం ఆత్మసంబంధమైన యూదులము. అందుకే దేవుని వాక్యములో పట్టణములో పెరిగే ఒలీవచెట్టుకు అడవిలో పెరిగే ఒలీవచెట్టుకు ఏలాంటి తారతమ్యము ఉన్నదో చూపిస్తుంది.

యూదుడైన దావీదు పట్టణములో (లేదా) ఇశ్రాయేలు దేశంలో పెరిగే ఒలీవచెట్టువలె ఉన్నాడు. మనము అడవి ఒలీవచెట్టువలె (అన్యులవలె) ఉన్నాము. స్వభావికమైన ఒలీవచెట్లు యూదులైన ఇశ్రాయేలీయులైతే అరణ్యంలో పెరిగిన ఒలీవచెట్లము మనమే. ఎందుకంటే మొన్నటివరకు ఎన్నోరకాలైన పూజలుచేసి వ్రతాలుచేసి,కొండలెక్కి కొండలు దిగి, ఎన్నోసార్లు అనేకరకాలైన ధ్యానము చేసి, నిజ దేవున్ని మరచి సృష్టిని ఆరాధించి సృష్టిలోని వస్తువులను, జన్మించి, చనిపోయే నరమాత్రులను పూజించి మనజీవితాలను శాపగ్రస్తంగా మార్చుకున్నాం. మనకు జన్మనిచ్చి, ప్రాణమిచ్చి, జీవమిచ్చి తన పోలికనిచ్చి ప్రాణాత్మశరీరములను తన వశంలో ఉంచిన దేవాతిదేవున్ని మరచి మనుష్యులచేత కల్పించబడినదానికి, మనుష్యులను దేవుళ్లని పూజించి, ఆరాధించడం ప్రారంభించాము. అందుకే మనబ్రతుకులన్ని అడవి బ్రతుకులుగ మారిపోయాయి. అరణ్యంలో ఏడ్చేవారికి సహాయం దొరుకుతుందా? దొరకదు. అరణ్యంలాంటి ఈ లోకంలో ఏవేవోచేసి వాటివెంట తిరుగుతున్న మనజీవితాలు అగమ్యగోచరంగా మారిపోయాయి. ఈరోజు స్వభావికమైన ఒలీవచెట్లు ఇశ్రాయేలు ప్రజలైతే అడవి ఒలీవచెట్లు మనమే. మనం మామిడిచెట్లంకాదు, అంజూరపుచెట్లముకాదు మనము అడవిఒలీవచెట్లము. అన్యఆచారాల్లో పెరిగాము, శపించబడిన అనుభవాల్లో పెరిగిన అడవి ఒలీవచెట్లలాంటి మనల్ని ప్రభువు స్వభావికమైన పట్టణములో పెరుగుతున్న నిజమైన ఒలీవచెట్టుతో దేవుడు అంటుకడ్తున్నాడు.

దిక్కులేని విధంగా పాడైపోయి, ఎన్నిపూజలుచేసినా మనసులో నెమ్మదిలేకపోవడం సమాధానం లేకపోవడం, దరిద్ర్యం దుష్టశక్తులయొక్క చేతిలో బ్రతుకంతా పాడైపోయి చావే శరణ్యమని మార్గము వెదుకుతున్న పరిస్థితులు వచ్చాయి. ఈ అరణ్యరోధన దేవుడు చూసాడు.

నీవు అరణ్యంలో పెట్టేకేకలు, అయ్యో దేవుడు అనేవాడు ఉన్నాడా? ఉంటే ఆ దేవుడు నాకు సహాయంచేయడా? అని నీవు ఏడ్చావు. ఆఏడ్చిన ఏడ్పుద్వారానే నీవు రక్షింపబడ్డావు. యేసు నీ కులదేవుడు కాదు, నీ మతదేవుడు కాదు. యేసుఎవరో నీకు తెలియదుకాని నీవు వెదకకపోయినా ఆయనే నీ దగ్గరికి వచ్చి నీకు రక్షణనిచ్చాడు. అందుకే పౌలుఅంటున్నాడు కృపచేతనే మీరు రక్షింపబడిఉన్నారు. మీ సొంత జ్ఞానముతో, బలముతో, శక్తితో యేసుప్రభువును వెదకి యేసుప్రభువును పట్టుకున్నవారు కాదు. ఆ యేసే మీ దగ్గరికి వచ్చి ఈ రోజు సమాధానాన్ని సంతోషాన్ని ఆనందాన్ని నెమ్మది జీవితాన్ని దేవుడు నీకు ప్రసాధించాడు. ఒక్కసారి నీ గతజీవితానికి ఈ రోజు జీవితానికి అంచనావేసుకో. గత జీవితంలోనే జీవిస్తూఉంటే ఈరోజు మనం బ్రతికివుండే వారమా? ఆలోచించుకో! ఈరోజువరకు సజీవులలెక్కలో ఉన్నామంటే ఆరోగ్యంతో ఉన్నామంటే కేవలం దేవుని కృప. ఎన్ని అపాయాలు గండాలు, శోధనలు చిక్కులు నిన్ను పీడిస్తువుంటే యేసుప్రభువు నిన్ను స్వస్థపరచి, చేరదీసి నీ మీదఉన్న సాతాను ప్రభావాన్ని కాల్చివేసి, నీ పాపపత్రాన్ని సిలువకు కొట్టి ఆయన రక్తంలో నీ పాపాన్ని శాపాన్ని కడిగి, నీ అప్పును, అనారోగ్యమును తొలగించి ఈరోజు నీ జీవితంలో నీ కుటుంబంలో శాంతిసమాధానం దేవుడు ప్రసాదించాడు.

ఉదాహరణగా ఇంటిలో ఉన్న మామిడిచెట్టును, రోడ్డుమీద ఉన్న మామిడిచెట్టును గమనించి చూస్తే రోడ్డుమీదఉన్న మామిడి చెట్టును పదిమంది 10రాళ్ళుపోగేసి దెబ్బమీదదెబ్బ చెట్టునుకొట్టి దానిపండ్లను, కాయలను రాల్చి దానిని పాడుచేస్తారు. ఎందుకు? అది రోడ్డుమీద ఉన్నది. అదే ఇంట్లో ఉన్న చెట్టును చూస్తే ఎవరు దాని మీద చేయివేయరు. ఒకప్పుడు మన బ్రతుకులు కూడా రోడ్డుమీద అడవిలో పెరిగిన చెట్టువలె ఉండి ఒక్కొక్క రాయితో కొట్టబడ్డాము. రాయితో కొట్టినప్పుడు అగమ్యగోచరంగా బ్రతుకు మారింది. ఇలా బ్రతుకుతున్న మనల్ని విగ్రహారాధన శాపంలో శపించబడిన అనుభవంలో పుట్టిన మనల్ని విరిచి స్వభావికమైన ఇశ్రాయేలు ప్రజలతో అనగా స్వభావికమైన ఒలీవచెట్టుతో అంటుకట్టాడు.

నిజమైన క్రైస్తవులు యూదులు మనంకాదు. దర్మశాస్త్రంవారిది, ఆజ్ఞలువారివి, పరిశుద్ధగ్రంథం వారది మనది కాదు. ఈరోజు మనమెందుకు చదువుతున్నాము? యూదుడైన యేసుప్రభువు నా దేవుడు అని ఎలా అంటున్నావు? అరణ్యంలో పెరుగుతున్న నిన్ను భయంకరమైనలోకంలో పెరుగుతున్న నిన్ను అడవి ఒలీవచెట్టుగా ఉన్న నిన్ను స్వభావికమైన ఒలీవచెట్టుతో అంటుకట్టాడు. అడవి ఒలీవచెట్టుగా ఉన్న నీకు నాకు ధర్మశాస్త్రంలేదు, ఆజ్ఞలు లేవు, నిజమైన ఆరాధనా లేదు. శపించబడిన చెట్టువలె అడవిలో అరణ్యరోధనచేత, శపించబడిన అనుభవాల్లో పెరుగుతున్నావు. దేవుడు నిన్ను కనికరించి దయాజాలిని చూపి, అడవి

ఒలీవచెట్టుగా పెరుగుతున్న నిన్ను, వంశపారంపర్యంగా వస్తున్న శాపంలో ఆచెట్టు కొమ్మలలో పెరుగుతున్న ఒక కొమ్మగా ఉన్ననిన్ను దేవుడు విరిచి ఈ కొమ్మను స్వభావికమైన ఒలీవచెట్టుతో ఇశ్రాయేలు ప్రజలైన యూధులతో అంటుకట్టాడు. ఇశ్రాయేలు ప్రజలతో అంటుకట్టబడగానే తర్వాత ఇశ్రాయేలు దేవుడే మనదేవుడైనాడు. ఇశ్రాయేలు ధర్మశాస్త్రమే మన ధర్మశాస్త్రం అయింది. **"అయితే కొమ్మలలో కొన్ని విరిచివేయబడి, అడవి ఒలీవకొమ్మవైయున్న నీవు వాటిమధ్యన అంటుకట్టబడి, ఒలీవచెట్టు యొక్క సారవంతమైనవేరులో వాటితో కలిసి పాలుపొందిన యెడల ఆ కొమ్మలపైన నీవు అతిశయించితివా, వేరునిన్ను భరించుచున్నది గాని నీవు వేరును భరించుటలేదు". రోమా 11:17**

రూతు ఎవరు? మోయాబీయురాలైన స్త్రీ. మోయాబీయులు శపించబడిన వంశపువారు. ఈ మోయాబీయురాలు అత్తతోపాటు బయలుదేరి వస్తున్నది. అత్తనేమో నీవు మోయాబీయురాలవు నావెంబడి రావద్దని అంటుంది. కాని మోయాబు స్త్రీయైన రూతు నీ దేవుడే నాదేవుడని, నీ జనమే నా జనమని, నీవు మృతిపొందుచోటనే నేను మరణిస్తానని, మరణంతప్ప మనల్ని ఎవ్వరువిడదీయకూడదని చెప్పింది. రూతు ఆరాధించే దేవుడు వేరు, నయోమి ఆరాధించే దేవుడు వేరు. అత్త హృదయంతో తన హృదయం కలిసిపోయింది. అత్త ఆలోచనతో తన ఆలోచన కలిసిపోయింది. ఆలోచన మనస్సు కలిసింది గనుక నీ దేవుడే నాదేవుడని చెప్పింది. మనంకూడా రూతుమాదిరిగా మోయాబీయురాలిగా శపించబడిన అనుభవాల్లో ఉన్న మనల్ని దేవుడు తీసికొని యూదాప్రజలతో అంటుకట్టాడు.

గమనించండి దేవుడు స్వభావికమైన ఒలీవచెట్టుకు ఉన్న కొమ్మలను కొన్ని విరిచివేసాడు. ఈరోజువరకు యూదులు యేసుప్రభువు దేవుడని నమ్మరు. ఇశ్రాయేలు దేశం మేము వెళ్లినప్పుడు మాకు అన్ని ప్రదేశాలను చూపించడానికి ఒక గైడ్ ఉన్నాడు. ఇశ్రాయేలు దేశమంతా అతను ఎక్కడఎక్కడా ఏఏ ప్రదేశాలు ఉన్నాయో అన్ని ప్రదేశాలను చూపిస్తున్నాడు. యేసుప్రభువును మీరు ఏమంటారు అని ఆగైడ్‌ను అడిగితే ఆయన మాకు బంధువు అని చెప్పాడు. యాకోబు యొక్క 12మంది కుమారుల సంతానమే ఇశ్రాయేలు దేశంగా మారింది. యేసుప్రభువు యూదాగోత్రం అనగా యాకోబుయొక్క 4వ కుమారుడైనయూదా వంశంలో యేసుప్రభువు జన్మించాడు. ఆ గైడు బెన్యామీను గోత్రంలో జన్మించాడు. అయనను అడిగితే మాకు బంధువు అవుతాడు అనిచెప్పాడు. మరి దేవుడని నమ్ముతారా? అంటే మేము నమ్మము మాకు యెహోవాయే దేవుడు, యెహోవానే ఆరాధిస్తామని అన్నాడు. వారికి క్రొత్త నిబంధనగ్రంథంలేదు. వారంతా పాటించేది పాతనిబంధన గ్రంథము. ఎదుకు ఇలా జరిగిదంటే యేసుప్రభువు పునరుత్థానుడై సమాధిలోనుండి లేచిన తర్వాత శాస్త్రులు, పరిసయ్యులు, సద్దుకయ్యులు సైనికులకు చాలా డబ్బులు ఇచ్చి యేసుప్రభువు సమాధిలోనుండి లేవలేదు,

అతని దేహాన్ని ఎత్తుకొని పోయారు అని ప్రకటన చేయించారు. అందుకే యేసుప్రభువు సమాధిలోనుండి లేచాడని ఇశ్రాయేలు ప్రజలు నమ్మరు. యేసుప్రభువు దేవుడు కాదని యెహోవాయే దేవుడని అంటున్నారు.

ప్రపంచదేశాల్లో ఉన్నవారందరు కూడా యేసుప్రభువే దేవుడని ఆరాధన చేస్తున్నారు. ఇందుకు కారణం ఏమిటి? ఎందుకువారు దేవుడని నమ్మడం లేదు? మనమెందుకు దేవుడని నమ్ముతున్నాము? మీరు ఎప్పుడైన మామిడితోటలోనికి వెళ్లి మామిడి తోటలో అంటుకట్టబడిన కొమ్మలను, అంటుకట్టబడి పెరిగిన చెట్లను చూసారా? కొన్ని తోటలకు వెళ్లితే ఆ భూమిలో మామిడిచెట్లు పెడ్తారు. కాస్త కొద్దిగా ఎదిగినతర్వాత చెట్టుకొమ్మను కట్‌చేసి వేరే మామిడి చెట్ల కొమ్మలకు అంటుకడ్తారు. అంటుకట్టిన తర్వాత పెద్ద పెద్ద మామిడికాయలు వస్తాయి. అందుకే చాలా తోటలో చెట్లను అంటుకడతారు. భూమిలో వేసిన విత్తనం వేరు, అంటుకట్టబడిన కొమ్మవేరు. అంటుకట్టబడిన కొమ్మకు విపరీతమైన పెద్దపెద్దకాయలు వస్తాయి. బయటినుండి తీసుకువచ్చిన కొమ్మలను అంటుకట్టడానికి చెట్టుమీద ఉన్న కొమ్మలను నరకకుండా కత్తిరించారు. కత్తిరించిన స్థలంలో బయటినుండి తీసుకువచ్చిన కొమ్మను అంటుకట్టగానే చక్కగా ఎదిగి, చక్కని పండ్లను ఇవ్వడం ప్రారంభిస్తుంది. యేసుప్రభువు దేవుడని వారునమ్మడం లేదు గనుక వారిని కత్తిరించాడు.

భారత దేశంలోఉన్న మనల్ని, అమెరికాలో ఉన్నవారిని, జపాన్‌లో ఉన్నవారిని, చైనాలో ఉన్నవారిని ఇలా ప్రపంచదేశాల ప్రజలందరిని తీసుకెళ్లి ఒలీవచెట్టుకు అంటుకట్టాడు. యేసుప్రభువుయొక్క రక్షణను వారు తృణీకరించినందున యేసుప్రభువు మా దేవుడు కాదని చెప్పినందువల్ల దేవుడు వారిని కత్తిరించాడు. మనల్ని దేవుడు ఆ స్థానములో అంటుకట్టాడు. ఒకవేళ వారు కత్తిరింపబడకపోతే అక్కడ మనకు స్థానమేలేదు, అంటుకట్టబడలేము. చెట్టుకు రంధ్రంచేసి వేరే కొమ్మను పెడితే దానికి పూత కాతరాదు. అంటుకట్టబడినదానికే పూత కాతవస్తుంది. దేవుడే వారికి గృడ్డితనాన్ని కలుగజేసాడు. కొంతకాలం వారిని ముసుగులో ఉంచాడు. వారిని కత్తిరించి కాస్తవారిని ప్రక్కనబెట్టి మనల్ని అంటుకట్టాడు. వారితో మనల్ని అంటుకట్టాడు గనుక వారిధర్మశాస్త్రము మనకు లభించింది. వారిదేవుడే మన దేవుడైనాడు. వారి క్రమాలే మన క్రమాలయ్యాయి.

నిన్న మొన్నటివరకు ఏవేవో మ్రొక్కిన నిన్ను తీసుకువెళ్లి ఇశ్రాయేలీయులతో అంటుకట్టడానికి కారణం ఏమిటి? ఆలోచించు! నిన్ను ఒక త్రాగుబోతుగానే దేవుడు ఎందుకు విడిచిపెట్టలేదు? శపించబడివాటిలో నీ కళ్లముందే ఎంతో మంది నాశనమవుతున్నారు. వారిమాదిరిగానే నిన్ను ఎందుకు విడిచిపెట్టలేదు. నీ ఊరిలో ఎంతో మందిని విడిచిపెట్టాడు

గదా! నిన్ను ఎందుకు విడిచిపెట్టలేదు? దేవుడు నిన్ను ప్రేమించాడు. దేవుని ప్రేమ నీకు అర్థంకాక దేవుని గురించి సరిగా అర్థం చేసుకునే మనస్సులేక ఆలోచించే శక్తిలేక ఏం భక్తిచేస్తున్నావో నీకే తెలియదు. ఇంతకుముందు నీవు మోయాబుజాతి, అరణ్యపుజాతి. ఇప్పుడు నీవు ఇశ్రాయేలు జాతిగా మారావు. అడవి ఒలివ చెట్టువైన నిన్ను తీసుకువెళ్లి అంటుకట్టడం ద్వారా స్వచ్ఛమైన ఒలీవచెట్టుగా మారిపోయావు. ఎంతటి ధన్యతను దేవుడు మనకిచ్చాడు. ఆలోచించండి. సమస్త స్తుతిమహిమ ఘనత ప్రభావములు యేసుకే చెల్లును గాక.

ఎందుకు కొమ్మలను మామిడిచెట్లకు అంటుకడ్తారు? ఫలించడానికా? ఎండిపోవడానికా? నిన్ను నన్ను ఒక ఒలీవచెట్టుతో దేవుడు ఎందుకు అంటుకట్టాడంటే మనం ఫలించడానికే అంటుకట్టాడు. దేవుడు మనల్ని ఫలించడానికే ఒలీవచెట్టుతో అంటుకడుతున్నాడు. గనుక మనం ఫలించడానికి ప్రయాసపడాలి. అడవి ఒలీవచెట్లమైన మనము స్వభావికమైన ఒలీవ చెట్లతో అంటుకట్టబడిన తర్వాత ఇప్పుడు అడవి ఒలీవ స్వభావం, ఆలోచనలు, తలంపులు మనలో నుండి వెళ్లిపోవాలి. ఇప్పుడు మనం యేసయ్యతో అంటుకట్టబడ్డాం కదా! యేసయ్యతో అంటుకట్టబడిన తర్వాత మన ఆచారాలు విడిచిపెట్టాలి. శరీర సంబంధమైన కోరికలను పోషించకుండా చంపివేయాలి. అడవిఒలీవ కొమ్మవైన నీవు అడవిగుణాలు నీలో అన్యఆచారలు ఉంచుకొని, నామకార్థక్రమాలు, లోక సంబంధమైన కోరికలతో నీ భక్తి చేయకూడదు. దైవ క్రమము కంటే లోకపు క్రమము మంచిదని కొంతమంది లోకంతట్టు పరుగెత్తుతారు. దేవుడు నిన్ను కనికరించి నీ కులం నుండి, నీ వంశం నుండి వేరుచేసి ఇంత గొప్పరక్షణను దేవుడు ఇచ్చి ఇశ్రాయేలు ప్రజలతో మనలను అంటుకట్టిన తర్వాత అడవి బుద్దులు మానుకొని మంచి ఒలీవ చెట్టువలె పెరగాలని దేవుడు ఆశిస్తున్నాడు. మళ్లీ అవే పాత ఆలోచనలు, పాత తలంపులను ఎందుకు వెంబడిస్తావు? అడవిగాడిదని పరిశుద్ధగ్రంథంలో వ్రాసిఉంది. ఈ అడవి గాడిద ఎవరో తెలుసా? మన తల్లియైన శారా ఈ దాసి ద్వారా నాకు పిల్లలను ఇవ్వమని ఒక స్త్రీని అబ్రహాముకు ఇచ్చింది. ఆ స్త్రీ హగరు. హాగరు సంతానమే అడవిగాడిద.

**"అతడు అడవి గాడిదవంటి మనుష్యుడు. అతనిచెయ్యి అందరికిని అందరి చేతులు అతనికిని విరోధముగా ఉండును. అతడు సహోదరులందరియెదుట నివసించునని దానితో చెప్పగా" ఆది 16:2**

మనం అడవిగాడిదవలె, అడవి ఒలీవచెట్టువలె ఉండక, అంటుకట్టబడిన స్వభావికమైన ఒలీవచెట్టువలె ఉండాలి. నీ అడవిబుద్దులను మానివేయాలి. అడవిగాడిదయొక్క పని వేరు. దానికి ఒక క్రమముండదు, ఊర్లో ఉన్న గాడిదలను కట్టేస్తారు. కాని అడవిగాడిదలను కట్టేవాడుఉండడు. ఈ హాగరుకు పుట్టినవాడు అడవిగాడిద. వీనితో ప్రపంచానికే తలనొప్పి ఈ రోజు ప్రపంచంలో ఉగ్రవాదం, మానవబాంబులు, టెర్రరిస్టులు ఇదంతా అడవిగాడిద

సంతానమే. దానికి ఒకకట్టు పద్దతి యజమానుడు ఎవరు ఉండరు. విచ్చలవిడిగా ఇష్టంవచ్చినట్లు తిరుగుతుంది.

**"అయితే అడవి గాడిదపిల్ల నరుడై పుట్టిననాటికిగాని బుద్ధిహీనుడు వివేకికాడు." యోబు 11:12**

అంటే అడవిగాడిద మనిషిగాపుట్టడం జరగని పని. బుద్ధిహీనుడు కూడా వివేకిగా జ్ఞానవంతునిగా మారడం జరగనిపని. అడవిగాడిద బుద్ధిలేనివ్యక్తితో తెలివిలేని వ్యక్తితో పోల్చబడింది. కొంతమంది ఎంతచెప్పినా వినరు. పట్టినదానికి మూడేకాళ్ళు అంటారు. మూర్ఖత్వం బుద్ధిలేనివారు ఈ అడవిగాడిదవలె ఉంటారు. మనం అడవిగాడిదవలె ఉండక స్వభావికమైన ఒలీవచెట్టుతో అంటుకట్టబడినవారమై మన లక్షణాలన్ని మార్చుకొని దైవికమైన ఒలీవచెట్టువలె పెరగాలి. అలాంటి స్వభావం నీకు రావాలంటే నిశ్చయంగా పరిశుద్ధాత్మ అభిషేకంతో కాల్చబడాలి.

దేవునితో అంటుకట్టబడాలంటే మూడువిషయాలు ప్రాముఖ్యమైనవి. మొదటిది ప్రార్థన. ప్రార్థనే ఆయనతో మనల్ని అంటుకట్టుతుంది. రెండవది విశ్వాసం విశ్వాసంతో ఉంటే ఆయన మన దగ్గరికి వస్తాడు. విశ్వాసంలేకుండా దేవునికి ఇష్టంగా బ్రతకడం అసాధ్యం. విశ్వాసం ద్వారా అంటుకట్టబడాలి. మూడవది పరిశుద్ధత. పరిశుద్ధంగా ఉంటే ఆయనతో అంటుకట్టబడ్తాము. గనుక ప్రార్థనద్వార విశ్వాసం ద్వారా పరిశుద్ధతద్వారా ఆయనతో మనం అంటుకట్టబడినవారమై నీలో ఉన్న అడవిస్వభావాలను అనగా అన్యఆచారాలను, లోకసంబంధమైన కార్యాలను విడిచిపెట్టి అంటుకట్టబడడం వలన యేసయ్యలో ఉన్న ఆశీర్వాదాలన్ని మనలో ప్రవహిస్తుండగా ఫలభరితమైన అనుభవాల్లో వర్ధిల్లాలని ప్రభువు కోరుకుంటున్నాడు. వేరులోనుండి కొమ్మలోనికి నీరు ఆహారపదార్థాలువచ్చి కొమ్మ బలంతెచ్చుకొని పూతపూసి, కాయలుకాసి ఎలా ఫలబరితంగా మారుతుందో అలాగే యేసయ్యలో ఉన్న ఆశీర్వాదాలన్ని యేసుతో అంటుకట్టబడిన మనం పొందుకొని జీవితాలను ఆశీర్వాదకరంగా మార్చుకోవాలి.

ఈరోజు నీవు అంటుకట్టబడ్డావా? ఇంకా అడవి ఒలీవకొమ్మగా ఉన్నావా? నీ పద్దతులు, ఆలోచనలు మార్చుకోవా? ఇంకా అడవి ఒలీవచెట్టుగానే అడవి గాడిదగానే ఉంటావా? ఆశీర్వాదపు గుంపులో చేరడానికి రావాలి. ఫలించడానికి నీవు రావాలి. నీవు ఎప్పుడైతే ఆయనతో అంటుకట్టబడతావో నిశ్చయంగా నీవు ఫలిస్తావు. నీ జీవితం ఫలభరితంగా మారాలని ప్రభువు కోరుకుంటున్నాడు. నీవు ప్రపంచంలో ఎక్కడికి వెళ్ళినా ఫలించలేవు. యేసయ్యదగ్గర మాత్రమే ఫలిస్తావు. ఆ యేసే నీ పరిస్థితులను మార్చగలడు.

ప్రభువు నిన్ను నీ కుటుంబాన్ని దీవించునుగాక!

# నిస్సీ

## పాటల సి.డి.లు

1. నా దాగుచోటు నీవే
2. మహోఘనుడా
3. ఇంపైన సువాసన
4. కృతజ్ఞతార్పణలు
5. నా గమ్యము నూతన యెరుషలేము
6. ఇశ్రాయేలు దేవా NEW
7. స్తోత్రార్పణ NEW

## విసిడిలు మరియు డివిడిలు

1. నేను మీకు క్షేమము కలుగజేసెదను
2. మలిన వస్త్రాలు
3. నాకు దీవెన దయచేయుము
4. నీ సూర్యుడికను అస్తమింపడు
5. ధైర్యము తెచ్చుకొనుము
6. నిరీక్షణ
7. నిన్ను నడిపించును
8. సౌందర్యము
9. ఐక్యత
10. ఆలోచన
11. సిలువను మోయుట
12. జయించిన వారికి ఆశీర్వాదము
13. నీకురాజుఎవరు ?

## ప్రసంగముల ఆడియో సి.డి.లు

1. పాపములో మరణించుట
2. పరిశుద్ధత గుర్చి దర్శనము
3. రమ్యమైన గుడారము
4. దహించు అగ్ని
5. ఆమె దీపము ఆరిపోదు
6. బలవంతుని చేతిలో
7. నా క్షేమానికి ఆధారం
8. నీవేమి ధరించితివి
9. పక్షి రాజు
10. అగ్ని జ్వాలలు
11. దీన మనస్సు తో చేసిన ప్రార్థన
12. దైవ నడిపింపు
13. అంజూరపు చెట్టు
14. పరలోకపు అగ్ని , పాతాళపు అగ్ని
15. కలత చెందనివాడు
16. ఉద్యానవనము
17. సిద్ధపాటు
18. క్షయభీజము అక్షయ భీజము
19. ఎండిన ఎడారిలో లేతమొక్క
20. గోపురము
21. జయము మనదే
22. లెబనోను సౌంధర్యం
23. దైవజనుని మాట వినుట

పాటల సి.డి ఒక్కటి 50రూ॥. ప్రసంగములు ఒక్కటి 30రూ॥ విసిడి, డివిడి ఒక్కటి 50రూ॥లు కావలసినవారు పోస్టు ద్వారా మనియార్డరు పంపి వీటిని పొందగలరు. పోస్టల్‌చార్జీలు అదనం. మా అడ్రస్ ...


**Nissi Ministries, H.No. 1-3-132/A6**
**ShastriNagar, Nirmal, Adilabad. 504106**
**Phone:08734-240147, 9390011485**


## గమనిక :

* ఈపత్రిక మీకు ఆశీర్వాదకరముగా ఉన్నట్లయితే ఇతరులకు పరిచయం చేయండి.
* మీ అడ్రస్‌ను ఈ మొబైల్ నంబర్‌కు **9390011485 - S.M.S** చేసినచో మీకు పత్రిక పంపించబడును.
* లేదా మీ ఈమేయిల్ ఐడి (E Mail ID) పంపినచో మీకు మేయిల్ చేయబడును.

**ఈ పరిచర్య నిమిత్తం కానుకలను, చెక్కులను, డిడిలను ఈ క్రింది అడ్రస్సుకు పంపగలరు**

**M.Jayaraju SBI-Bank Branch: Nirmal**
**A/c No: 31665876753 IFSC Code: SBIN0006405**

## సాక్ష్యము | ఆపత్కాలములో ఆదుకున్న అద్భుతకరుడు

నా పేరు ప్రేమమ్మ మాది సారంగాపూర్, ఆదిలాబాద్ జిల్లా. నా సాక్ష్యమేమనగా మా వివాహం అయిన నెలరోజులకే నా దగ్గరివారు చేతబడిచేసారు. చేయని పూజలులేవు తిరగని గుళ్ళులేవు, కట్టుకోని తాయత్తులేదు చూపించని డాక్టర్ లేడు. ఎంత తిరిగినా ఆరోగ్యం మాత్రం దినదినం క్షీణించి కృంగిపోయింది. ఎక్కడచూసినా ఇంటివారే చేతబడి చేసారు యింట్లో ఉండకూడదని అన్నారు. అందుకే ఇంటిలోనుండి వెళ్ళిపోయి నేను నాభర్త వేరేచోట ఇల్లు అద్దెకున్నాము. కొద్దిరోజులకు మళ్ళి అలాగే అమవాస్యకు పున్నానికి కాళ్ళు, చేతులు, నడుములో, ఛాతిభాగములో, తలలో ఏదో పెద్దబరువు విపరీతమైన నొప్పివచ్చేది. అదే సమయంలో నేను 7 నెలల గర్భవతిని. హాస్పిటల్‌లో చూయించాను అన్ని రిపోర్టులు నార్మల్‌గా వచ్చాయి. ఏమి ప్రాబ్లం లేదు అన్నారు డాక్టర్లు కాని ఏమైందో ఏమో కడుపులోనే పాపచనిపోయింది. ఆ సమయంలో ఇంటిలో శాంతి సమాధానం కరువైంది బాధతట్టుకోలేని పరిస్థితి. అప్పుడు మా ఇంటిముందు చర్చి ఉండేది. ఎప్పుడునాకు వెళ్ళాలనిపించేది కాని నా భర్త వద్దనేవాడు. ఒకరోజు ఆ సేవకుడు నాతో మాట్లాడి దేవుని దగ్గరకు వస్తే ఆరోగ్యం బాగవుతుంది అని చెప్తే నేను నమ్మలేదు. కాని అప్పుడప్పుడువెళ్ళి ప్రార్ధన చేయించుకొని వచ్చేదాన్ని కాని మావాళ్ళు ఎంతో వేధించారు, అనరాని మాటలు అన్నారు. ఆ మాటలకు చనిపోవాలని అనిపించేది. ఆ సమయంలో కొద్దిగా కొద్దిగా చర్చికి వెళ్లాను సేవకులు ప్రతిరోజు నా గురించి ప్రార్ధన చేసారు. అలా ఆరోగ్యం కోలుకోవడం ప్రారంభమైంది. చర్చికి వెళ్లాను నా భర్తకూడ వెళ్లమని చెప్పారు. అలా కొద్దిరోజుల్లోనే నా ఆరోగ్యం బాగైంది. అప్పుడే నిస్సీ మినిస్ట్రీస్‌లో జరిగే 7రోజుల ఉపవాస పండుగలు ప్రారంభమైనాయి. సేవకులు అక్కడికి వస్తే నీ ఆరోగ్యం పూర్తిగా బాగవుతుందని చెప్పారు. ఆ పండుగలకి వచ్చాను దేవుని శక్తిని చూచాను, దేవుని వాక్యం విన్నాను, బలపడ్డాను. ఆ పండుగలలోనే బాప్తీస్మం పొందాను. తర్వాత ఇంటికి వచ్చాను. నా భర్త ఇరుగుపొరుగువారి మాటలు విని నన్ను చర్చికి వద్దనడం, పూజలు చేయమని బాధపెట్టడం చేసాడు. అలా కొద్దిరోజులు గడిచింది. దేవునిసన్నిధిలో ప్రార్ధనచేస్తూ ఇంక భర్త చెప్పిన విగ్రహారాధన పూజలు చేసేదాన్ని. భర్త ఇంట్లో లేనప్పుడు చర్చికి వెళ్లి సేవకులతో సమస్యలు చెప్పి ప్రార్ధన చేసుకునేదాన్ని. సేవకులు ధైర్యం చెప్పి దేవుడు మారుస్తాడు చర్చికి వద్దంటే ఇంట్లో నే ప్రార్ధన చేసుకో అనిచెప్పారు. నా భర్త నీ ఆరోగ్యం మంచిగా చేయిస్తాను కాని చర్చికి మాత్రం వెళ్లకు అని చెప్పాడు. మళ్ళీ అమవాస్యకు పున్నానికి పొర్లడం నోట్లో నుండి రక్తం కక్కడం జరిగింది. అయినా చర్చికి వద్దన్నాడు. ఒకరోజు రాత్రి నా భర్త నిద్రలోనే నా మెడకు నా చీరను గట్టిగా చుట్టి చంపాలని చూసాడు అది ఆయనకు తెలియకుండానే జరిగింది. అదే సమయంలో దేవుడు నాకు మెలుకువను ఇచ్చి రక్షించాడు. మరియు రెండవసారి కత్తితో చాతిలో పొడిచాడు. ఆ మచ్చలు ఇప్పటి వరకు ఉన్నాయి. అప్పుడుకూడ దేవుడు మెళకువను ఇచ్చి రక్షించాడు. మరియు రెండవసారి

కత్తితో చాతిలో పొడిచాడు.  అప్పుడుకూడా దేవుడే రక్షించాడు. మూడవసారి నిద్రలో 5లీ॥ కిరోసిన్ పైనపోసి అగ్గిపెట్టెకోసం వెదుకుతుండగా దేవుడు నాకు మెళకువకలిగించాడు. అరచినప్పుడు ఇంటి ప్రక్కవారువచ్చి ఏమైంది అనగానే నా భర్తకు కూడా మెళకువవచ్చింది. ఇదంతా కూడా అర్ధరాత్రి సమయంలో జరిగింది. ఇది చూసి ఇంటి ఓనర్స్ ఇల్లు ఖాళీచేయమని చెప్పారు. నీవే నీ భార్యను చంపాలని చూస్తున్నావు, అనగానే నేను ఎందుకు అలా చేస్తాను? నాకు ఏమి  తెలియకుండానే అలా జరిగింది అన్నాడు. ఇలాంటి ప్రమాదాలనుండి కూడా దేవుడు నన్ను రక్షించాడు.

తిరిగి మళ్ళీ స్వంత ఇంటికి వచ్చాము. మళ్ళీ మా అత్తమామలు, ఆడపడుచులు, నా భర్త అందరు కలిసి చర్చికి వెళ్ళవద్దు, విగ్రహారాధన చేయాలి అనిచెప్పగానే, ఆరోగ్యం ఇంకా క్షీణించింది. నాతోపాటు నా భర్తకు కూడా ఆరోగ్యం క్షీణించింది. మా అత్త మామవాళ్ళు ఎవరెవరినో తీసుకువచ్చి పూజలు చేయించేవారు. అప్పుడు ఏమిచేయాలో మాకు అర్థం కాలేదు. మళ్ళీ పాత స్థితికే వచ్చాను. దైవజనులకు ఫోన్‌చేసి సమస్య చెప్పేదాన్ని దైవజనులు ప్రార్థన చేసి ధైర్యం చెప్పేవారు. నా భర్త పనికి వెళ్ళిపోగానే ఎంతో వేధించేవారు నా అత్తమామ, ఆడపడుచులు. ఇంటిదగ్గర 3నెలలు ఉన్నాము. ఎన్నో శ్రమలమధ్యలో ఉన్నాము. ఒకరోజు  నాకేమో ఆరోగ్యం బాగాలేక పడుకున్నాను మా ఇంటివారు మాట్లాడుకుంటున్నారు. దీనిని ఏలాగైనా నొగిలి నొగిలి చచ్చేటట్లు చేస్తే ఇంకొకఆమెను మళ్ళీ వీడికి పెళ్ళిచేయవచ్చు అని మాట్లాడిన మాటలు నా భర్త విన్నాడు. అప్పుడు నా భర్త నా భార్య చెప్పింది నిజమే అని నమ్మి దైవజనుని కలిసాడు. దైవజనుడు ఆ ఇంట్లో బాగా శోధన ఉంది. అయినవారే ఆమెను చంపాలని చూస్తున్నారు కాబట్టి నీవు ఇక్కడినుండి వెళ్ళిపోయి నిర్మల్‌లో ఉండమని చెప్పారు. అప్పుడు కొద్దిరోజుల్లోనే నిర్మల్ వచ్చాం. దైవసేవకులను కలిసాం. దైవజనులు  బలపరచి ప్రార్థనచేసి ధైర్యం చెప్పేవాడు. దైవజనులు ఎప్పుడు ప్రార్థన చేసిన నా భర్త నేను క్రిందపడిపోయేవారం. సాతాను బంధకాల మధ్య పడివున్న మమ్ములను దేవుడు బాగుచేసాడు. కొద్దిరోజుల్లోనే నా భర్త ప్రభువును స్వరక్షకునిగా అంగీకరించాడు. అప్పటివరకు రాని మా బంధువులు మా అభివృద్ధిని చూసి మా దగ్గరికి రావడం ప్రారంభించారు. దైవజనుల ఆలోచనమేరకు మంచివ్యాపారాన్ని ప్రారంభించడానికి ప్రభువు కృపచూపాడు. అదే సమయంలో దేవుడు నా గర్భాన్ని తెరిచాడు. నమ్మకమైన వర్కర్స్ దొరకనందునా 8 నెలల గర్భంతో ఉన్నప్పటికి వ్యాపారం చేయడానికి నా భర్తతో కలిసి ఆటోలో రోజూతిరిగినా ఏ ప్రమాదం జరగలేదు. డాక్టర్లు గర్భసంచి లూజ్‌గా ఉంది కుట్లువేయాలని, లేకపోతే గర్భం పోతుందని చెప్పారు. కాని దేవుడే నా పక్షమున నిలబడి అన్ని విషయములో కృపను చూపాడు. కుట్లు వేయించకపోయినా ఏమికాకుండా దేవుడు సురక్షితంగా కాపాడి, సుఖమైన ప్రసవాన్ని ఇచ్చి, చక్కని కుమారున్ని బహుమానంగా దేవుడు ఇచ్చాడు. ఇప్పుడు మా అత్తమామయ్య కుటుంబసభ్యులు మందిరానికి వస్తున్నారు. దేవుడు మా కుటుంబంలో సమాధానాన్ని దయచేసాడు.

దేవుడు ఈ చిన్న సాక్ష్యాన్ని దీవించునుగాక. ఆమెన్

Regd. of Newspaper of India
TELTEL/2015/60909

Regd. No. ADB/012/2012-14
License to post on concessional rates

Printed matter

To,

# నిస్సీ మినిస్ట్రీస్

శాస్త్రీనగర్, నిర్మల్, ఆదిలాబాద్ 504106

ఫోన్ : 08734-240147, 9390011485

Email ID: nissi.jayadwajamu@gmail.com

Published By: M. Priyadarshini W/o M. jayaraj, H.No. 1-3-132/A6
Shastrinagar, Nirmal, Adilabad Dist. Pin: 504 106

Edited Printed & Owned by: Pastor. M. Jayaraj, H.No. 1-3-132/A6
Shastrinagar, Nirmal, Adilabad Dist. Pin: 504 106

Regd. of Newspaper of India
TELTEL/2015/60909

Regd. No. ADB/012/2012-14
License to post on concessional rates

Printed matter

To,

# నిస్సీ మినిస్ట్రీస్

శాస్త్రీనగర్, నిర్మల్, ఆదిలాబాద్ 504106

ఫోన్ : 08734-240147, 9390011485

Website: www. nissi ministries.org

Email ID: nissi.jayadwajamu@gmail.com

Published By: M. Priyadarshini W/o M. jayaraj, H.No. 1-3-132/A6
Shastrinagar, Nirmal, Adilabad Dist. Pin: 504 106

Edited Printed & Owned by: Pastor. M. Jayaraj, H.No. 1-3-132/A6
Shastrinagar, Nirmal, Adilabad Dist. Pin: 504 106